# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 34, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 23 - ఏప్రిల్ - 2025

### ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు...

## కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ



- పోలవరం నిధులు, బనకచర్ల అనుమతులపై చర్చ
- ఏపీ ప్రాజెక్టులకు కేంద్ర సాయం కోరిన చంద్రబాబు
- జలశక్తి మంత్రికి పోలవరం, బనకచర్లపై సీఎం వినతి

ఢిల్లీ: విదేశీ పర్యటనను ముగించుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అప్పలనాయుడు, హరీష్ బాలయోగి, సానా సతీష్ తదితరులు ఉన్నారు. సమావేశంలో ప్రధానంగా

మిగతా..2లో

# "రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు

- రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారు
- దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు
- సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట
- లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా?



పీఎస్ఆర్ ఆంజనేయుల్ని కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీ పీఏసీ మీటింగ్‌లో స్పందించారు. "రాష్ట్రంలో భయానక వాతావరణం

గుంటూరు: రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారని.. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పీఏసీ సమావేశంలో కూటమి ప్రభుత్వ కక్ష రాజకీయాలపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ముంబై నటి జత్వానీని వేధించారంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట. ఇదే కేసులో మరో ఇద్దరు పోలీస్ అధికారుల పట? ప్రభుత్వ తీరును కోర్టు తప్పుబట్టింది. మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా:

సృష్టిస్తున్నారు. ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి

మిగతా..2లో



2లో

### పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుంది..

- ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకమైన రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం
- గత వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రేషన్ మాఫియా విచ్చలవిడిగా కొనసాగింది

### 'మా ప్రభుత్వం వచ్చాక

## మిమ్మల్ని వదిలిపెట్టం'..

### పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

తెలంగాణ పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారు

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం

ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక విడుదలతో లగచర్ల బాధితులు హైదరాబాద్ నందినగర్‌లో కేటీఆర్‌తో భేటీ



2లో



2లో

### అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు సజ్జనార్ హెచ్చరిక

ఆకర్షణీయ ప్రకటనలతో రుణ యాప్‌ల నిర్వాహకులు ప్రజలను మోసం చేస్తున్నారని వెల్లడి

రిజిస్ట్రేషన్ సమయంలో వ్యక్తిగత డేటాను సేకరిస్తున్నారన్న సజ్జనార్

రుణం చెల్లించలేని వారి వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని వెల్లడి

యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన



2

### మయన్మార్‌లో సైబర్ క్రైమ్ వెట్టిచాకిరి.. బండి సంజయ్ చొరవతో స్వదేశానికి తెలంగాణ, ఏపీ యువకులు

బ్యాంకాక్‌లో ఉద్యోగాల పేరిట మయన్మార్‌కు తరలింపు

నలుగురు తెలుగు యువకులను సైబర్ నేరాలు చేయాలంటూ నిర్బంధం




### సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..

సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా

శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు

ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు

1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

2లో



### పార్లమెంటే సుప్రీం.. ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు

పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు

రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్'

### మీ లేఖను చారిత్రక

# నగరంలో చదివాను

## రాహుల్ గాంధీ లేఖపై రేవంత్ రెడ్డి స్పందన

- 'రోహిత్ వేముల' చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ లేఖ
- 'ఎక్స్' వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ స్ఫూర్తిదాయకమైన పిలుపు తనను బలంగా తాకిందన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు, విద్యాసంస్థల్లో వివక్షను రూపుమాపేందుకు ప్రత్యేకంగా 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాసిన లేఖపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోమవారం పార్టీ అగ్రనేత రాసిన లేఖను ముఖ్యమంత్రి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. రాష్ట్రంలో యువతకు భద్రత కల్పించే దిశగా చట్టం అవసరమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. రోహిత్ వేముల, పాయల్ తాడ్వీ, దర్శన్ సోలంకి వంటి ఎందరో ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువకులు అర్ధాంతరంగా తనువు చాలించడం దురదృష్టకరమని రాహుల్ గాంధీ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మొదలు రోహిత్ వేముల వరకు ఎంతో మంది ఎదుర్కొంటున్న వివక్షకు చరమగీతం పాడేలా, భవిష్యత్తులో మరెవరికీ ఇలాంటి

మిగతా..2లో



2

### వాటే వెల్‌కమ్.. సౌదీలో ప్రధాని మోదీకి అదిరిపోయే స్వాగతం..

- రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు
- రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ సౌదీ వెళ్లారు
- ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన

### భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు

## అందించేందుకు సిద్ధం



- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటన
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు వాణిజ్యం, రక్షణపై దృష్టి
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చల విధివిధానాలు ఖరారు
- జైపూర్‌లో వాన్స్ ప్రసంగం

ఢిల్లీ: భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చల విధివిధానాలు ఖరారయ్యాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. తన భారత పర్యటనలో భాగంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ

మిగతా..2లో



2

### అరెస్టులు పారదర్శకంగానే జరుగుతున్నాయన్న అనిత

- వైసీపీ హయాంలో హింస పరాకాష్ఠకు చేరిందని మండిపాటు
- విచారణకు అందరూ సహకరించాలని హితవు

### జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో

## పర్యాటకులపై ఉగ్ర దాడి

కాల్పుల ఘటనలో ఒకరి మృతి, ఆరుగురు పర్యాటకులకు గాయాలు

పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలో ఘటన

ఘటనాస్థలానికి చేరుకున్న భద్రతా బలగాలు, వైద్య సిబ్బంది

జమ్ము కశ్మీర్: జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో ఒకరు మృతి చెందగా, ఆరుగురు



గాయపడినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ సంఘటనతో పహల్గాంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే, పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద

మిగతా..2లో



2

### 'మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ'

నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం

' ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు

శుభోదయం
బుధవారం - 23 - ఏప్రిల్ - 2025

# ‘మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ’

కోల్ కతా: పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ ఈనెల తొలి వారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వేల మంది రోడ్డున పడ్డారు. ఈ తీర్పును ఇప్పటికే ఖండించిన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మరోసారి ఉద్యోగాలు కోల్పోయిన వారికి భరోసా ఇచ్చారు. ‘ మీ ఉద్యోగాలకు, మీ జీతాలకు నేను గ్యారంటీ’ అంటూ మద్దతుగా నిలిచారు. నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం చేశారు. మిడ్నాపోర్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మమతా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ‘ ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు. ఉద్యోగం ఉందా.. జీతాలు సరైన సమయానికి పడుతున్నాయా లేదా అనే విషయం గురించే ఆలోచించండి. టీచర్ల నియామకాల్లో పారదర్శకత సంబంధించి జాబితాను ప్రభుత్వం. కోర్టులు పరిశీలిస్తాయి,. మీ ఉద్యోగాలకు నేను గ్యారంటీ. తిరిగి స్కూళ్లకు వెళ్లి మీ విధులు నిర్వర్తించండి. ఈ విషయం గురించి గత రాత్రి నుంచి చాలాసార్లే మాట్లాడాను. నేను మీతో ఉన్నా’ అని మమతా బెనర్జీ తెలిపారు. ఎవరైతే ఉద్యోగాలు కోల్పోయారో వారి తరఫున రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేస్తామని, అప్పటివరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని మమత విజ్ఞప్తి చేశారు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016కు సంబంధించి ఉపాధ్యాయ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్‌సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ఆదేశించింది.

# పార్లమెంటే సుప్రీం.. ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి, రాజ్య సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే ‘అల్టిమేట్ మాస్టర్స్’ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. “ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం” అని అన్నారాయన. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. రాజ్యాంగ కార్యకర్తగా తాను మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు మార్గనిర్దేశం చేయబడుతుందని అన్నారు. అంతకు ముందు.. “రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు” అని ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారాన్ని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి బిల్లుల విషయంలో గడువు విధించడానికి ముడిపెడుతూ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఓ సీనియర్ న్యాయవాది, పైగా ఉప రాష్ట్రపతి హోదాలో ఉండి ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతిపేక్షాలు సహా మేధో వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. మరోవైపు.. బీజేపీ నేతలు సహా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా సుప్రీం కోర్టు స్పందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తాము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అని బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది.

# సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..

ఢిల్లీ: సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. అయితే ఈసారి టాప్–10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు. తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

# అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: రుణాలిచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. రుణ యాప్ నిర్వాహకులు ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలని ఏమారుస్తున్నారని పేర్కొన్నారు. లోన్ రిజిస్ట్రేషన్ పేరుతో ఫోన్ కాంటాక్టులు, గ్యాలరీ ఫోటోలు, ఇతర వివరాలను సేకరించి, రుణం చెల్లించలేని పరిస్థితులు వచ్చినప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ వేధిస్తున్నారని తెలిపారు. దీంతో ఎంతోమంది మనోవేదనకు గురై ప్రాణాలు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లోన్ యాప్స్ నిర్వహకులు వేధింపులకు గురిచేస్తే భయపడవద్దని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏం చేయలేమనే ఆందోళనకు గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఇందుకు సంబంధించిన ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన ట్వీట్‌కు జతపరిచారు.

# మయన్మార్‌లో సైబర్ క్రైమ్ వెట్టిచాకిరి..

## బండి సంజయ్ చొరవతో స్వదేశానికి తెలంగాణ, ఏపీ యువకులు

హైదరాబాద్ : బ్యాంకాక్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మయన్మార్‌లో సైబర్ ఉచ్చులో చిక్కుకుపోయిన ముగ్గురు తెలంగాణ వాసులు, ఒక ఆంధ్రప్రదేశ్ వ్యక్తిని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్వదేశానికి రప్పించారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఆయన చొరవ తీసుకుని వీరిని భారత్‌కు రప్పించారు. కేంద్ర మంత్రి చొరవతో మయన్మార్‌లో ‘సైబర్ క్రైమ్’ వెట్టిచాకిరికి గురవుతున్న వారికి విముక్తి లభించింది. బండి సంజయ్ చొరవతో స్వదేశానికి చేరుకున్న బాధితుల్లో రంగారెడ్డి జిల్లా కోహెడకు చెందిన రాకేష్ రెడ్డి, ఏ. శివశంకర్, కరీంనగర్ జిల్లాకు చెందిన కానూరి గణేశ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆకుల గురు యువ కిశోర్ ఉన్నారు. వివరాల్లోకి వెళితే, అధిక వేతనాలతో బ్యాంకాక్‌లో ఉద్యోగాలంటూ కొందరు బ్రోకర్లు ఈ యువకులను నమ్మించారు. తీరా వారిని మయన్మార్‌కు తరలించి, అక్కడ సైబర్ మోసాలు చేసేందుకు బలవంతం చేశారు. రోజుకు 16 గంటల పాటు పనిచేయించుకుంటూ, ఎదురు తిరిగితే చిత్రహింసలకు గురిచేసేవారని బాధితులు వాపోయారు. కోహెడకు చెందిన రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, తమను జగిత్యాలకు చెందిన వంశీకృష్ణ అనే ఏజెంట్ మోసం చేశాడని చెప్పారు. అక్కడకు వెళ్లాక పని చేయనన్నందుకు తన పాస్‌పోర్ట్ లాక్కుని, ఆహారం కూడా పెట్టకుండా హింసించారని, చివరకు దొంగలుగా చిత్రీకరించి అక్కడి ఆర్మీకి అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనలాంటి బాధితులను బండి సంజయ్ చాలామందిని రక్షించారని తెలుసుకుని, తన తండ్రి ద్వారా కేంద్ర మంత్రి కార్యాలయాన్ని సంప్రదించామని రాకేశ్ రెడ్డి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే బండి సంజయ్ స్పందించి, విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేసి తమను విడిపించేందుకు చర్యలు తీసుకున్నారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇంకా అనేక మంది తెలుగు రాష్ట్రాల యువతతో పాటు వందలాది భారతీయులు మయన్మార్‌లో ఇలాంటి సైబర్ వెట్టి చాకిరిలో చిక్కుకున్నారని సమాచారం ఉందని, వారిని కూడా సురక్షితంగా రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. యువత ఇలాంటి బ్రోకర్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.

# పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుంది..

అమరావతి: ఏలూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకమైన రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం అని తేల్చి చెప్పారు. కానీ, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రేషన్ మాఫియా విచ్చలవిడిగా కొనసాగింది అని ఆరోపించారు. ఇప్పుడు, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితిని చక్కబెడుతున్నాం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంత అరాచకం జరిగిందో ప్రజలకు బాగా తెలుసు అని పేర్కొన్నారు. కాగా, పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుంది.. నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు.

# “రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు

మొదటి పేజి తరువాయి



మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా. ఒక వ్యక్తిని ఇరికించడానికి కేసులు క్రియేట్ చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవస్థలను దిగజారుస్తున్నారు. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు. ప్రభుత్వం ఇలా పోతే రాష్ట్రంలో అరాచకం తప్ప ఏం మిగలదు. .. ఎంపీ మిథున్ రెడ్డిని కూడా టార్గెట్ చేశారు. ఎలాగైనా మిథున్‌రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు. కాలేజీ రోజుల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి ఎదురించారు. కాబట్టే పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు. లేని ఆరోపణలు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు. బాబు హయాంలో లిక్కర్ స్కాంపైనా గతంలో సీఐడీ కేసు పెట్టింది. మనం తెచ్చిన లిక్కర్ పాలసీ విప్లవాత్మకమైంది. ప్రైవేట్ దుకాణాలు తీసేసి ప్రభుత్వమే నిర్వహించింది. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా? ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి..” అని పీఏసీ సభ్యులను ఉద్దేశించి వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. “విశాఖలో రూ.3వేల కోట్ల భూమిని ఊరు పేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు రూ.1500–2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. రూ.36వేల కోట్ల పనులను ఇప్పుడు రూ.77 వేలకు పెంచారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో అనేకసార్లు నేను చెప్పాను. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కలేదు అని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి. కాని, దేశవ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు? మన ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయి. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. రూ.3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు? ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు రూ.700 కోట్లు ఇవ్వాలి. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ కలుపుకుంటే రూ.7వేల కోట్లకు గాను రూ.700 కోట్లు ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టుబాటు ధరలేదు. పెట్టుబడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో %భూాజ% గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు మమేకం కావాలి. జిల్లా అధ్యక్షులను సమన్వయం చేసుకోవాలి. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యాన్ని అందించాలి.

మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా: వైఎస్ జగన్

..పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. పార్టీకి చెందిన ప్రతీ కార్యక్రమాన్ని మనది అనుకుని చేసుకోవాలి. అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలి. మన పార్టీకి పెద్దగా మీడియా లేదు. టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నారు. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారు. అందుకనే గ్రామస్థాయిలో కార్యకర్తను తయారు చేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధనాన్ని వాడుకోవాలి. దీనిపై అందరికీ అవగాహన కల్పించాలి. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే మనపై తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. కాని ప్రజలు మనల్ని నమ్మారు, ఆశీర్వదించారు. ఇప్పుడు కూడా చంద్రబాబుపై వ్యతిరేకతను మూసేయడానికి వాళ్ల మీడియా ప్రయత్నిస్తుంది. కాని ప్రజల తీర్పే అంతిమం. వాళ్లిచ్చే నిర్ణయాన్ని ఎవ్వరూ మార్చలేరు. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారు. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారు. కానీ ప్రజలు ఆశీర్వదించారు. ఇవాళ ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. ఎవ్వరూ ఆపలేరు. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారు. కలియుగంలో రాజకీయాలు ఈ రీతిలోనే ఉంటున్నాయి. కాని, భయపడి రాజకీయాలు మానుకుంటారు అనుకోవడం పొరపాటు. ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం. మన పార్టీకి ఉన్న విలువలు, విశ్వసనీయత మనల్ని ముందుండి నడిపిస్తాయి. ప్రజలకు చేసిన మంచి ఇంకా ఆయా కుటుంబాల్లో బతికే ఉంది. ఈ మేరకు పీఏసీ సభ్యులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలి. వారిలో స్ఫూర్తిని నింపాలి. కష్టాలనుంచే నాయకులు ఎదుగుతారు. ప్రతిపక్షంలో మనం చేసే పోరాటాలను ప్రజలు గుర్తిస్తారు. ఆశీర్వదిస్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఒక పార్టీకి నాయకుడిగా వారి పనితీరు కూడా నా దృష్టికి వస్తుంది. ఇంకా టైముందిలే, తర్వాత చూద్దాంలే అన్న ధోరణి వద్దు. పార్టీలో అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు స్పందిస్తే, ఆ సంకేతం పార్టీ శ్రేణులకూ వెళు ంది, ప్రజల్లోకి వెళ్తుంది. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉద్ధృతంగా వెళ్లాలి. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి.. పోరాటం చేయాలి. ఎలాంటి రాజీపడొద్దు. ప్రతి సమావేశంలోనూ అజెండాను నిర్దేశించుకుని దానిపైన డిస్కషన్ చేయాలి. పార్టీకి సూచనలు చేయాలి. పార్టీ ఐక్యంగా ఉండి, పార్టీ కార్యక్రమాలను బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలి. ఏ జిల్లాలో ఏ సమస్య వచ్చినా, ఆ సమస్య మనది అనుకుని దాని పరిష్కారం కోసం ప్రయత్నించాలి. వెంటనే కమిటీలు ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలి. ఎవరో ఏదో ఆదేశాలు ఇస్తారని వెయిట్ చేయాల్సిన అవసరం లేదు, ప్రజలకు అండగా ఉండడం, పార్టీని బలోపేతం చేయడం అన్నది ముఖ్యం” అని వైఎస్ జగన్ చెప్పారు.

# మీ లేఖను చారిత్రక నగరంలో చదివాను

మొదటి పేజి తరువాయి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మొదలు రోహిత్ వేముల వరకు ఎంతో మంది ఎదుర్కొంటున్న వివక్షకు చరమగీతం పాడేలా, భవిష్యత్తులో మరెవరికీ ఇలాంటి అన్యాయం జరగకుండా ఈ కొత్త చట్టం దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ లేఖను ఎక్స్ వేదికగా పంచుకుని, తాను చారిత్రక హిరోషిమా నగరంలో ఉన్నానని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించే సమయంలో రాహుల్ గాంధీ లేఖను చదివానని తెలిపారు. రాహుల్ గాంధీ స్ఫూర్తిదాయకమైన పిలుపు తనను బలంగా తాకిందని, గర్వించదగిన భవిష్యత్తును రూపొందించడంలో ఆయన ఆలోచనలు, భావాల స్ఫూర్తితో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దళిత విద్యార్థులకు విద్యాసంస్థల్లో వివక్ష ఎదురవకుండా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కులకు సూచించారు.

# భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు అందించేందుకు సిద్ధం

మొదటి పేజి తరువాయి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అమెరికా, భారత్ రెండూ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారని వాన్స్ స్పష్టం చేశారు. భారత్‌తో న్యాయమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటుందని, భాగస్వామ్య దేశాలతో మంచి ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని వాన్స్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా ఇంధనంతో పాటు, అత్యాధునిక ఎఫ్35 యుద్ధ విమానాలను విక్రయించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకున్న జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్‌లకు రాజస్థాన్ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. మంగళవారం ఉదయం వారు చారిత్రక ఆమెర్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఉప ముఖ్యమంత్రి దియా కుమారి వారికి స్వాగతం పలికారు. అలంకరించిన ఏనుగులు, రాజస్థానీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలతో వాన్స్ కుటుంబానికి ఆత్మీయ ఆహ్వానం లభించింది. వారి పర్యటన నేపథ్యంలో ఆమెర్ కోటను సందర్శకులకు 24 గంటల పాటు మూసివేశారు. అంతకుముందు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ సహకారం, ఇంధనం, ఆధునిక సాంకేతికతలు, వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇరు దేశాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించడాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. భారత్‌కు తాము భాగస్వాములుగా వచ్చామని, సంబంధాలను బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని జైపూర్ ప్రసంగంలో వాన్స్ అన్నారు. “గతంలో కొన్నిసార్లు వాషింగ్టన్ ప్రధాని మోదీకి బోధించే వైఖరితో వ్యవహరించింది. మేము దానికోసం ఇక్కడకు రాలేదు,” అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీకి ఉన్న ప్రజాదరణ అమోఘమని, ఆయన రేటింగ్‌లు తనకు అసూయ కలిగించేలా ఉన్నాయని తాను మోదీతో అన్నట్లు వాన్స్ తెలిపారు.

# ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు... కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ

మొదటి పేజి తరువాయి



సమావేశంలో ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధుల విడుదల, పనుల పురోగతిపై చర్చించినట్లు సమాచారం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం, పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే, రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించడంలో కీలకమైన బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు ద్వారా తరలించి, పెన్నా నదితో అనుసంధానించే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం లభిస్తే రాయలసీమ నీటి కష్టాలు తీరతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఏపీ ప్రభుత్వం ఆశిస్తోంది.

# అరెస్టులు పారదర్శకంగానే జరుగుతున్నాయన్న అనిత

అమరావతి: మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారులు అప్పటి రాజకీయ నాయకులను, ముఖ్యమంత్రిని మెప్పించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా పనిచేసి ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాదంబరి జెత్వానీ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరిగిన విచారణలో లభించిన ఆధారాలతోనే చట్ట ప్రకారం ఆంజనేయులును అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి కక్ష సాధింపు లేదని ఆమె స్పష్టం చేశారు. గతంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, తమ ప్రభుత్వంలో ఏ అధికారికి అలాంటి పరిస్థితి రాలేదని మంత్రి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము ఎన్నో కేసులు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ ఏ అధికారిపైనా కక్ష సాధించలేదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు ఎందుకు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందో ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. తప్పులు చేయించి, ఇప్పుడు అధికారులు ఇబ్బందుల్లో ఉంటే కనీసం పక్కన నిలబడకుండా వారి వ్యక్తిత్వం గురించి మాట్లాడటం సరికాదని విమర్శించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి అనిత అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు కొనసాగిందని, అచ్చెన్నాయుడు నుంచి పట్టాభి వరకు ఎందరో టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని, చివరికి డీజీపీ కార్యాలయం పక్కనే ఉన్న టీడీపీ కార్యాలయంపై దాడి జరిగినా సమర్థించుకున్నారని ఆమె గుర్తు చేశారు. పాత్రికేయులు, సోషల్ మీడియా కార్యకర్తలు, అమరావతి మహిళలను కూడా సీఐడీ ద్వారా వేధించారని అనిత ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా, ఎక్కడైనా శవం కనిపిస్తే జగన్ రోడ్లపైకి వస్తున్నారని ఆమె విమర్శించారు. తమ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హెూంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బాధితుడి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు పునర్విచారణకు ఆదేశాలు ఇచ్చామని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆధారాలు లభించిన తర్వాతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, విచారణకు అందరూ సహకరించాలని ఆమె కోరారు.

# వాటే వెల్‌కమ్.. సౌదీలో ప్రధాని మోదీకి అదిరిపోయే స్వాగతం..

ఢిల్లీ: ప్రధాని మోదీకి సౌదీలో అదిరిపోయే వెల్ కమ్ లభించింది. గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రధాని మోదీకి వెల్ కమ్ చెప్పింది సౌదీ. ఫైటర్ జెట్స్ తో గ్రాండ్ గా స్వాగతం పలికింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్–15 విమానాలు ఎస్కార్ట్ గా దానిని అనుసరించి గౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది విదేశాంగ శాఖ. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలో పేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ మధ్య ఇటీవల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ మంగళవారం ఉదయం సౌదీ అరేబియా పర్యట నకు వెళ్లారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, ప్రజల మధ్య సంబంధాలతో సహా రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన, గణనీయమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో జరిగే సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, రక్షణ సహకారం, ప్రాంతీయ భద్రత, కనెక్టివిటీ తదితర అంశాలపై ప్రధాని మోదీ చర్చించే అవకాశం ఉందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాలు సహకారాన్ని బలోపేతం చేయడానికి అనేక ఒప్పందాలను ఖరారు చేస్తాయని భావిస్తున్నారు. ఈ పర్యటనలో మోదీ, మహమ్మద్ బిన్ సల్మాన్ ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్య మండలి రెండవ సమావే శానికి సహ అధ్యక్షత వహిస్తారని మిస్రీ చెప్పారు. సల్మాన్ సౌదీ ప్రిన్స్ తో జరిగే సమావేశంలో భారత యాత్రికుల కోటాతో సహా హజ్‌కు సంబంధించిన అంశాలపైనా ప్రధాని మోదీ చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ‘మా ప్రభుత్వం వచ్చాక మిమ్మల్ని వదిలిపెట్టం’..

హైదరాబాద్: తెలంగాణ పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. లగచర్లలో భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు న్యాయబద్ధంగానే ఉన్నా, భూసేకరణ సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు మాత్రం చట్టప్రకారం లేదని దుయ్యబట్టింది. ఈ మేరకు నివేదికను విడుదల చేసింది. ఎన్‌హెచ్ఆర్‌సీ నివేదిక విడుదలతో లగచర్ల బాధితులు హైదరాబాద్ నందినగర్‌లో కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా, హెూంమంత్రిగా, సీఎంగా సిగ్గుపడాలి. లగచర్లలో మహిళలపై దాడి చేశారు. బాధితుల పక్షాన ఎన్‌హెచ్ఆర్‌సీని సంప్రదించాం. పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీం కోర్టుకు వెళతాం. లగచర్లలో ఓవర్ యాక్షన్ చేసిన అధికారులను వదలం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిక్షిస్తాం’ అని హెచ్చరించారు.

# జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర దాడి

మొదటి పేజి తరువాయి

ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగింది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుంది. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు, వైద్య బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన పర్యాటకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.


# భాకరాపేట లో నూతన విగ్రహాలు ఊరేగింపు






సిద్ధవటం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని శంకర దేవస్థానం నందు నూతన విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం ప్రభాత సేవ, ప్రధాన కలశ షోడశోపచార పూజలు, యంత్రములకు , మరియు మూలవిరాట్ లకు పూజలు మంగళవారం సాయంత్రం భాకరాపేట గ్రామం పురవీధులలో మూలవిరాట్ గ్రామోత్సవం, కోలాటం వేసుకుంటూ గ్రామమంతా స్వాములవారిని ఊరేగింపుగా తిప్పుతూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు భజనలు చేస్తూ ఉన్నారు ఈ కార్యక్రమంలో ఏకైక రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఏ కుల రాజేశ్వరి రెడ్డి గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్ద భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బాపులపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ :ఏప్రిల్ 22( శుభోదయం న్యూస్): జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దీపక్ నెక్సజెన్ అధినేత ఏ. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలు ఉన్నత లక్ష్యాలతో సమున్నత స్థానాలను అది రోహిస్తున్నారని కొనియాడారు. ఈ పాఠ శాల ఉన్నత ప్రమాణాలతో నడపటం బడుతున్నందుకు అభినందిస్తూ పాఠశాల భౌతిక అభివృద్ధికి 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. 2024 %బూజ% ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చి 584 మార్కులు సాధించిన సైరాభాను కు 25 వేల రూపాయల నగదు, 552 మార్కులు సాధించిన %ు%. కిర్తన కు 20వేల రూపాయల నగదు, 500 మార్కులు పైగా సాధించిన 5 గురు విద్యార్థుల కు 5 వేలు చొప్పున , ఇంటర్మీడియట్ లో కాలేజీ 1,2 వచ్చిన షేక్.రబియా, టీ. నాగ త్రివేణి లకు 5 వేలు చొప్పున మొత్తం 1 లక్ష కీ. శే. కడియాల రామారావు నగదు పురస్కారాన్ని కడియాల కాశీ అన్నపూర్ణ అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు జ్ఞాపికలను కాకాని వెంకటేశ్వర రావు, అరుణ దంపతులు అందజేశారు. క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను వీరమాచినేని సత్య ప్రసాద్ అందజేశారు. పేరెంట్స్ కమిటి మరియు ఉపాధ్యాయులు సుంకర సుభాష్ చంద్ర బోస్ ని ఘనంగా సత్కరించారు. వచ్చిన అతిథి లకు తాజుదీన్ బాబా ట్రస్ట్ భోజనం వసతి కల్పించింది. ప్రధాపాధ్యాయులు టీ. వి. నాగేశ్వరావు, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ అందరికీ ధన్యవాదములు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో సుభాష్ చంద్రబోస్, సత్య ప్రసాద్ కాకాని అరుణ, లలిత కామేశ్వరి, మానవతా కోటేశ్వరరావు, శివన్నారాయణ, విజయ్, లుథర్ పాల్. రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# : తిమ్మారెడ్డి పాలెం ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులో సర్టిఫికెట్లు పంపిణీ







లింగసముద్రం కే సురేష్ శుభోదయం న్యూస్ : తిమ్మారెడ్డి పాలెం మోడల్ స్కూల్ నందు వృత్తివిద్య కోర్సులు నేర్చుకొని శిక్షణ తీసుకున్న ఐ టీ ఐ టి ఎస్ విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి షేక్ మహమ్మద్ హాఫ్టర్, ఎస్ఎంసి చైర్మన్ ఉప్పుటూరి మధు, ఒకేషనల్ ట్రైనర్ ఎం పాండురంగయ్య ,మరియు పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగినది .ఈ ఇంటర్న్షిప్ లో భాగంగా పదవ తరగతి మరియు ఇంటర్ ఐ టి ఐ టి ఎస్ విద్యార్థులు 80 గంటల పాటు వివిధ సంస్థలలో శిక్షణ తీసుకోవడం జరిగినది.

## భూమి,నీరు,గాలిని సంరక్షించుకోవాలి సామాజికవేత్త మాలకొండారెడ్డి



శుభోదయం న్యూస్ బిట్రగుంట:సమాజంలోభూమినీరు గాలినిసంరక్షించుకొని, పర్యావరణపరిరక్షణకొరకుకృషి చేయాలని కావలిలోక్అదాలత్ సభ్యులుమాలకొండారెడ్డి తెలిపారు. బోగోలుమండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులపాఠశాలఆవరణలో మంగళవారం "ప్రపంచధరిత్రి దినోత్సవం" సందర్భంగామొక్కలు నాటిపర్యావరణపరిరక్షణపై బాలికలకుఅవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాలకొండారెడ్డిమాట్లాడుతూజల కాలుష్యం, వాయుకాలుష్యం నివారించిసారవంతమైనభూమిని కాపాడుకొని, వృక్షసంపదను పెంచుకొనిఆరోగ్యంగా జీవించాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులపాఠశాలప్రిన్సిపల్ ఎన్.



పద్మావతిమాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లవాడకంనియంత్రించిగుడ్డ సంచులు,విస్తరాకులుఎక్కువగా వినియోగించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూమొక్కలునాటి పర్యావరణపరిరక్షణకు కృషి చేయాలనికోరారు. పైకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు

# బోగోలులోసంపూర్ణసారారహిత గ్రామాలప్రకటన



(శుభోదయంన్యూస్) బిట్రగుంట: బోగోలుమండలంలోనికప్పరాళ్ళతిప్ప బోగోలు,చెంచులక్ష్మీపురం, సోమేశ్వరపురంగ్రామాలను సంపూర్ణసారారహితగ్రామాలుగా ప్రకటించడంసంతోషంగాఉందని, ఈఏడాదిజనవరి19నుండిఏప్రిల్ 20వరకుమూడునెలలపాటుతమ సిబ్బందిస్థానికఅధికారులసహాయ సహకారాలతోనాటుసారా తయారీ,అమ్మకం,రవాణానాటు సారాసేవించడంవలనకలిగే అనారోగ్యసమస్యలు ,ఆర్థిక ఇబ్బందులపైఆయాగ్రామాలలోని ప్రజలనుచైతన్యపరచి,సారా రహితగ్రామాలుగాతీర్చిదిద్దడం పట్లవిశేషకృషిచేశారని ఎక్సైజ్ శాఖడిప్యూటీకమిషనర్ టి. శ్రీనివాసరావు,ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్



కమిషనర్ దయాసాగర్, జిల్లాప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయుడుఅన్నారు.రాష్ట్ర ప్రభుత్వంఆంధ్రప్రదేశ్ ను సంపూర్ణ సారారహితరాష్ట్రంగా తీర్చిదిద్దేందుకుఏర్పాటుచేసిన నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగామండలకమిటీసభ్యులతో మంగళవారంమండలపరిషత్ అభివృద్ధికార్యాలయంలో ఏర్పాటుచేసినకార్యక్రమంలో వారుమాట్లాడారు.పై కార్యక్రమంలోమండలకమిటిచేర్మేన్,యం.ఆర్.ఒ సురేష్ బాబు,కన్వీనర్ కావలిఎక్సైజ్ సి.ఐ శ్రీనివాసులు,యంపిడిఒ సుబ్రమణ్యం,అటవీశాఖఅధికారి సుమన్, వెలుగుఏపిఎం నవీన్, మహిళాశిశుసంక్షేమశాఖఅధికారి కోటేశ్వరి,ఎక్సైజ్ఎస్ఐ.దేవిక,ఎస్ కే భాషావల్లి,ఇతరకమిటీసభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# వాకమల్లవారిపాలెం ఎంపీపీ స్కూల్లో వార్షికోచవం :



లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ ): వాకమలవారిపాలెం స్కూల్ ఈరోజు అనగా మంగళవారంవార్షికోచవం జరిగింది. పిల్లలు డాన్సలతో అలరించారు లింగసముద్రం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి సహకరించాలని కోరారు వాకమల్లవారిపాలెం స్కూలు మోడల్ స్కూల్ గా చేసామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్ జడ్పీహెచ్ స్కూల్ లింగసముద్రం హెచ్ఎం మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవటం వలన మానసిక వికాసం నైపుణ్యత త్రిబుల్ ఐటీ లో అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ శివకుమార్ మాధవరావు వాకములవారిపాలెం స్కూల్ హెచ్ఎం భాస్కరరావు సునీత సుహాసిని మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బోగోలులోధరిత్రిదినోత్సవం సందర్బంగామొక్కలునాటినఅళహరిసుధాకర్...



శుభోదయంన్యూస్ బిట్రగుంట:జనసేనపార్టీకావలినియోజకవర్గంఇంచార్జ్ అళహరిసుధాకర్ మంగళవారంధరిత్రిదినోత్సవం సందర్భంగాపర్యావరణ పరిరక్షణపైప్రజలకుఅవగాహన కల్పించేకార్యక్రమము లోభాగంగాబోగోలుమండలంజువ్వలదిన్నె,చె న్నారాయునిపాలెం పంచాయితీ ప్రాంగణముమరియుపాఠశాల ప్రాంగణములోమొక్కలునాటే కార్యక్రమముజనసేనపార్టీ మత్స్యకారకమిటీఆద్వర్యంలో చేపట్టారు.ఈసందర్భంగాఆయనమట్లాడుతూ డాక్టర్ తేజ సౌజన్యముతో మరియు మత్స్యకారరాష్ట్రకార్యదర్శి శ్రీను, మత్యకారఅధ్యక్షులు డీఆర్.రవి పర్యవేక్షణలోమరియుమత్స్యకార కమిటీసభ్యులసహకారంతోనిర్వహించడంజరిగిందన్నారు.1969లోనేఐక్యరాజ్యసమితి పర్యావరణపరిరక్షణకోసం మొదలుపెట్టి, ప్రపంచంఅంతటా ఏప్రిల్ 22 , 1970నుండిఎర్త్ డే(ధరిత్రిదినోత్సవం)వార్షిక కార్యక్రమంగాఅప్పటిఅమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీప్రకటించి అమలు చేస్తున్నారనితెలిపారు. మనకు తల్లిధరిత్రిపైఅనువైనచోట మొక్కలునాటి,చుట్టూఉన్న పరిసరాలనుకాలుష్యమునుండి కాపాడి,పుడ్మితల్లిమనల్ని,వ ంన భావితరాలనుకాపాడేశక్తిని సంతరించుకునేలాచేద్దాంమనిపిలుపునిచ్చాడు.కావలి సముద్రతీరంవెంబడిఅడవులను నరికేసి,రొయ్యలసాగుకోసం గుంటలుతవ్విప ర్యావరనాన్నిపాడుచేస్తునారనిదీనివలన సముద్రం కోతకుగురిఅయిమత్స్యకారుల జీవనోపాధినిదెబ్బతీస్తుందన్నారు. ఈవిషయమురాష్ట్ర ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ దృష్టికికూడాతీసుకువెళ్తానని తెలిపారు. అధికారులుదీనిపైన తక్షణముచర్యలుతీసుకోవాలని కోరారు.జనసేనపార్టీ సిద్ధాంతాలలోభాగమైన పర్యావరణాన్నిపరిరక్షించి అభివృద్ధిప్రస్థానం" వైపు అడుగులువేద్దాంని పిలుపునిచ్చారు.పైకార్యక్రమములోజనసేనపార్టీ మత్స్యకారనాయకులు, పంచాయతీఅధ్యక్షులు,వీర మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంకొండ పంచాయితీ ఆర్ఎస్ పెండేకల్లులో ఉపాధి పనులు తనిఖీ చేసిన ఎండిఓ విశ్వ మోహన్....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని రామకొండ పంచాయతీ ఆర్ఎస్ పెండేకల్లు లో జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్ నాగరాజు ఆద్వర్యంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మండల ఎం డి ఓ విశ్వ మోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల గురించి ఎం డి ఓ విశ్వ మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని తెలియజేస్తూ గత జనవరి నెల నుంచి జరిగిన ఉపాధి హామీ పనులను చేసిన పనులకు గాను ఇంకా వేతనాలు చెల్లించలేదని గ్రామాల్లోని ప్రజలు అడగడం జరిగిందని ప్రభుత్వం నిధులను విడుదల చేసినప్పటికీ త్వరలోనే ఉపాధి కూలీల పనులు చేసిన ప్రతి ఉపాధి కూలీలకు వేతనాలు త్వరలోనే వారి అకౌంట్లలో పడుతాయని తెలియజేశారు.

# పదోన్నతులు కల్పించండి ఆర్డీవోను కలిసిన వీఆర్ఏలు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్)పదోన్నతులు కల్పించాలని గ్రామ రెవెన్యూ సహాయకులు ఉమ్మడి తిరుపతి రెవిన్యూ డివిజనల్ అధికారి బి.రామమోహన్ ను కలిశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ఉమ్మడి తిరుపతి రెవిన్యూ డివిజన్ పరిధిలోని అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు ఆఫీస్ సబార్డి నేట్ /వాచ్మెన్ ప్రమోషన్ విషయమై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని మనవి చేస్తూ తొందరగా అర్హులైన వీఆర్ఏ ల సీనియా రిటీ లిస్టు తయారు చేసి డివిజన్ పరిధిలో గల మండలాలకు పబ్లిష్ చేయాలని కోరడమైనదని తెలిపారు.ఆర్డీవో స్పందిస్తూ తొరలోనే సీనియారిటీ లిస్టు మండలాలకు పంపుతామని హామీ ఇవ్వండం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు వై. లక్ష్మణ్, సాంబయ్య, అంకయ్య, నాగరాజు, బాబు, తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# నూతన వరుడిని ఆశీర్వదించిన బియ్యపు శ్రీవాణి రెడ్డి



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం, న్యూస్) : శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ లో నివాసం ఉంటున్న చిట్టెం భాస్కర్, బుజ్జమ్మ దంపతుల కుమారుడు వివాహ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి వరుడు మౌని కుమార్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి మేస్త్రి, మధు రెడ్డి,చిట్టెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్రశాల పరిసరాల్లో అడవి జంతువు సంచారం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని సత్రశాల పరిసరాల్లో మంగళవారం అడవి జంతువు సంచారం స్థానికుల్లో భయాందోళన కలిగించింది. సత్రసాలలోని టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద అడవి ప్రాణి మునబోతు తిరుగాడుతూ కంటబడటంతో అక్కడి ప్రాజెక్టు ఉద్యోగులు, గృహిణులు భయాందోళనకు గురయ్యారు. అడవి జంతువు సంచార సమాచారాన్ని అటవీ అధికారులకు చేరవేయడంతో వారు రంగ ప్రవేశం చేశారు. అధిక ఎండలో పరుగెడుతున్న జంతువును పట్టుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుండగా ఎండ తీవ్రతకు గురై అడవి జంతువు పరిగెడుతూనే ప్రాణాలు విడిచింది. అడవి జంతువు మృతి చెందినట్టుగా ఫారెస్ట్ అధికారులు ధ్రువీకరించారు.

# కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడదాం - ఎమ్మెల్యే బూచేపల్లి



దర్శి నియోజకవర్గం, శుభోదయం న్యూస్: దర్శి నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ శ్రేణులు అధ్యక్షులతో దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దర్శి పార్టీ ఆఫీస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు మండల పార్టీ అధ్యక్షులు కృషి చేయాలి అని, అన్ని మండల కమిటీ లు అనుబంధ సంఘ కమిటీ లు వెంటనే పూర్తి చేయాలి అని ఆదేశించారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన మండల నాయకులు అందరూ కలిసికట్టుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎన్నా బత్తిన వెంకట సుబ్బయ్య, చింతా శ్రీనివాస రెడ్డి, సుబ్బారెడ్డి దర్శి పట్టణ అధ్యక్షులు సాంబ మరియు జడ్పిటిసిలు రత్న రాజు, నుసుం నాగిరెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మారెడ్డి ,దర్శి వైస్ ఎంపీపీ సోము దుర్గా రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ లు పాశం మధుసూదన్ రెడ్డి, దేవదానం, కోటయ్య,మాజీ స్టేట్ బ్యూటీషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజయ్య,కౌన్సిలర్స్ మోహన్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి ఎంతో ఉపయోగం -రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి(ఆర్ ఓ ఆర్)చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సదస్సు లో పాల్గొన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్వర్గస్థులైన రోమన్ క్యాథలిక్ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ కునివాళులు అర్పించారు.భూ భారతి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సభ ప్రారంభానికి ముందుగా భూ భారతి (ఆర్ ఓ ఆర్ )చట్టం పై జిల్లా కలెక్టర్ హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసి చట్టంలోని ప్రతి ఒక్క అంశాన్ని సమగ్రంగా వివరించారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మినహాయించగా మిగిలిన 32 జిల్లాలలో 4జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని,ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూభారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం అమలు చేస్తున్నామన్నారు.2025,మే 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 28 జిల్లాలోనూ జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరుస్తామన్నారు.గతంలో సాదా బైనామా ధరణిలో అవకాశం లేకపోవడంతో కోర్ట్ కూడా ఏమీ చేయలేకపోయిందని అన్నారు.ధరణి క్రింద స్వీకరించిన పరిష్కారం కాని,9.26 లక్షల దరఖాస్తులను భూభారతి లో పరిష్కరిస్తామన్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ రెవెన్యూ, ఫారెస్ట్, భూదాన్,వక్ఫ్, దేవాదాయ భూములపై పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందించవచ్చునని, ఆక్రమించిన వారు ఎవరైనా విడిచిపెట్టే ప్రసక్తి లేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు 10లక్షల వరకు వైద్య సదుపాయాలు, 200 వాట్స్ ఉచిత విద్యుత్, 500 రూలకే వంటగ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం తో పాటు 6వేల కోట్లు వెచ్చించి ధనికులతో సమానంగా నిరుపేదలు కూడా సన్నబియ్యంతో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశ్యం తో సన్నాలు పండించిన రైతులకు బోనస్ గా 500 రూ.లు బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయాల నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు కోరిక మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ,ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని,నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూభద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూసమస్యలు ఇకపై ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)వీరారెడ్డి, స్థానిక తహసిల్దార్ పరిగీ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు , ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు మంగళవారం శీలంవారిపల్లె గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి, రోడ్లను,మురుగునీరు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు.అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామంలోని మురుగు నీరు కాలువలు లేకుండా చూడాలని మి ఇంటి పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్యా ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాల సమస్యలపై.....

### ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు



శుభోదయం న్యూస్ /పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి ఏప్రిల్ 22: ఎన్టిపిసి మిలీనియం హాల్ లో ఎన్టిపిసి,ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాల డివిజన్ల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విషయంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జరిపిన సమావేశంలో ఈ ప్రాంత ప్రభావిత గ్రామాలు ఎల్కలపల్లి, లక్ష్మీపురం, గేట్, విర్లపల్లి, చేతన్య పూరి కాలనీ, గుంటూరు పల్లి ప్రాంత డివిజన్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడారు వీర్లపల్లి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని అందుకు ఇంటిస్థలం, ఇల్లు కట్టించే బాధ్యత ఆర్ ఎఫ్ సి ఎల్ తీసుకోవాలని ఎల్కలపల్లిగేటు రోడ్డుపై ఆర్ ఎఫ్ సి ఎల్ నిర్మించిన అడ్డుగోడను తొలగించాలని ఇటీవలే ఎల్కలపల్లిగేటు నుండి గుంటూరుపల్లి వరకు వేసిన నూతన రోడ్డు పొడవునా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసి వాహన దారుల ఇబ్బంది తొలగించాలని ఈ ప్రాంతంలో కాలుష్యం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల దృశ్య హాస్పిటల్ నిర్మించాలని కాలుష్యం బారిన పడుతున్న పశువుల కోసం వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని ప్రతి గ్రామంలో డివిజన్లో ఓపెన్ జిమ్ నిర్మించాలని రోడ్స్ మరియు డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సానుకూలంగా స్పందించి ఆర్ఎస్ఎల్ అధికారులతో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు కందుల సతీష్, మాజీ కోర్పరేటర్ మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజకుమార్,మాజీ ఎంపీటీసీ పులి సత్యనారాయణ, ఆసిఫ్ పాషా,కొక్కిరాల శ్రీనివాస్ రావ్, కన్నూరి శంకర్, మానాల ప్రభాకర్, యర్రం హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత్ రెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 22బీ వర్గల్ మండలం గౌరారం గ్రామంలోని ఏన్నెల్లి నాగరాణి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయలు చెక్కును వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేని బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని అన్నారు. ప్రజల ఆరోగ్యం దేశ అభివృద్ధికి మూలమని ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తున్నారు అన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ




పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): వర్దన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలో రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిలుగా లివరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ%శీ% ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూన్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ , చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, డైరెక్టర్లు గోపాల్ రావు, ఆగయ్య, మహిళా అధ్యక్షులు మాసాని సువర్ణ, ఎస్సీ సెల్ కన్వీనర్ నరకోట రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్, నాగార్జున, పాషా, రామారావు, గడ్డం జనార్ధన్, కుమార్ రావు, చందర్రావు మాజీ ఎంపిటిసి, మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వెంకటరావు, గోపానపల్లి దేవస్థానం చైర్మన్ రాధిక రాజు, డైరెక్టర్లు గోపికృష్ణ, సీనియర్ నాయకులు పాషా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు 6 గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో కొత్త మల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థుల హవా

### అధిక మార్కులు సాధించిన విద్యార్థులు సన్మానించిన యూత్ సభ్యులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం కొత్త మల్లూరు గ్రామం, మంగళవారం రోజున వెలువడిన ఇంటర్ ఫలితాలలో కొత్త మల్లూరు గ్రామానికి చెందిన బట్ట విష్ణు ను ఇంటర్ ఫస్టియర్ లో 465/470 మార్కులు సాధించగా, గుంటుపల్లి స్ఫూర్తి ఇంటర్మీడియట్ సెకండియర్ లో 970/1000 మార్కులు సాధించి కొత్త మల్లురు గ్రామానికి గర్వకారణంగా నిలిచారని ఆ గ్రామ యూత్ కమిటీ సభ్యుడు మునిగల సాంబులు అన్నారు..బట్ట విష్ణు, గుంటపల్లి స్ఫూర్తి మట్టిలో మాణిక్యాలు మా ఊరికి ఈరోజు గర్వ కారణంగా నిలిచిన విద్యా కుసుమాలు పేదరికాన్ని అధిగమించాలన్న, సమాజాన్ని మార్చాలన్న, ప్రపంచాన్ని జయించాలన్న ఒకే ఒక ఆయుధం చదువు, అటువంటి చదువులో ఈరోజు మా గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి వాళ్ల ప్రతిభతో ఈరోజు మా గ్రామానికి గొప్ప పేరును




సాధించిపెట్టారు.. ఇలాంటి విద్యార్థులే మా గ్రామ స్థితిగతుల్ని మార్చే ముందు తరాల విధాతలుగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి మునిగెల.సాంబులు మరియు,యూత్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ సభ్యులు గుండారపు.పూర్ణమాటూరి.నవీన్మునిగేలా.నరేష్బట్ట లక్ష్మి ప్రశాంత్మాటూరి .రమేష్అన్నారపు.సుమంత్మునిగేలా. కళ్యాణ్మాటూరి.వెంకట్.

## సంగెంమండలం కోటా వెంకటాపురంలో.... జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నిర్వహించిన ప్రోగ్రాం



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల శాసనసభ్యులు రేవూరు ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసీసీ , టిపిసిసి ప్రతిష్టమ్మకంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు విజయవంతం చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తో పాదయాత్ర చేస్తూ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ చేసెందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ సైనికుడు బహుజన వాదులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సమన్వయ కమిటి మెంబర్ లు మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ సంఘాల నాయకులు డైరెక్టర్లు చైర్మన్లు బహుజనవాదులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## పోలవరంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది



(శుభోదయం న్యూస్ ), పోలవరం ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టు కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం మండలంలోని నిర్వాసిత గ్రామాలైన కట్కూరు, ఎర్రవరం గ్రామాలను స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మనోహర్ నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్వాసితులందరికీ అంత్యోదయ పథకం నిర్వాసితు కుటుంబాలకు ప్రతినెల 35 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి కార్యక్రమం మాదిరిగానే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. ఇకనుండి రేషన్ కార్డులు అన్ని ఏటీఎం కార్డు సైజులో ఆధునికరించి లబ్ధిదారులకు అందిస్తామనని ఆయన అన్నారు. ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా పనిచేయడం



అదృష్టంగా భావిస్తున్నట్లు మనోహర్ తెలిపారు. అదేవిధంగా జీలుగుమిల్లి, పాలచర్ల నూతన సిసి రహదారిని ప్రారంభించి ఎర్రవరంలో కాలనీ ఇళ్లను పరిశీలించి రిపేర్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో పలు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంట మురళి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జనసేన జిల్లా



ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, కూటమి నాయకులు, ఉండవల్లి సోమ సుందరం, చాట్రాతి ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బీజేపీ మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ఎంపిటిసి నాలి శ్రీనివాసరావు, వెలుగు సిబ్బంది, (ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ ) సిబ్బంది కూటమి నాయకులు తదితరులు అధికసంక్యలో పాల్గొన్నారు.




## సిపిఎం చలో కలెక్టరేట్ మహా ధర్నాను జయప్రదం చేయండి -ఎండి. జహంగీర్‌సిపిఎం జిల్లా కార్యదర్శి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కై డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28వ తేదీన సిపిఎం చలో కలెక్టరేట్ మహాధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారంపులిగిల్ల, కేర్చుపల్లి,వెలువర్తి,గ్రామాల్లో మహాధర్నా కరపత్రం ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 28న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభించి కలెక్టరేట్ మహాధర్నా వరకు చేరుకుంటుందని తెలిపారు పాలకులు మారిన పాలన తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలు పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి నాన్చుతున్న వైనం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా మారి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న పూర్తి చేసి సాగునీరు అందించలేకపోయారన్నారు మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు.ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో గత 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైన పునాది గాని కాల్వ పనులు నేటికీ పూర్తి చేయలేకపోయారని నిధుల ప్రకటన తప్ప ఆచరణలో పనులు పూర్తిచేసి నీరును అందించలేకపోయారని కనీసం ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఎయిమ్స్ ఆస్పత్రి లో పూర్తి స్థాయి వైద్యం అందించలేకపోయారని విస్తరణ పనులు వేగంగా పూర్తి చేసి ఎయిమ్స్ రూరల్ హెల్త్ కేర్ సెంటర్ లను జిల్లాలో ఏర్పాటు చేయాలని సంచార వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు, జిల్లా కేంద్ర ఆసుపత్రి తో పాటు సిహెచ్సి,పీహెచ్సీలలో,పల్లె దావఖానలలో డాక్టర్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటల వైద్య సేవా కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు మధిర గ్రామాల్లో వెంటనే రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారుల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు.28 న జరిగే ఈ మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కలుకూరి ముత్యాలు, కేర్చిపెల్లి శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, పులిగిల్ల శాఖ సహాయ కార్యదర్శి వేములనాగరాజు,నాయకులు వరికుప్పల యాదయ్య,వేముల చంద్రయ్య,దొడ్డి యాదగిరి, వేముల ఆనంద్,వనం యాదయ్య, మారబోయిన ముత్యాలు, వేముల అమరేందర్,వరికుప్పల బాబు,మారబోయిన ప్రశాంత్,వేముల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతమ్.




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), ఏప్రిల్ 22: దళిత రత్న అవార్డులు అందుకున్న దొమ్మాటి శివకుమార్, మీసాల ఎల్లేష్ లను, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతమ్ మంగళవారం మాసబ్ ట్యాంకులోని వారి చాంబర్ లో అభినందించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆయన ఆకాంక్షించారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, తెలంగాణ దండోరా విద్యార్థి సంఘం స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ వారి చాంబర్ లో మమ్మల్ని అభినందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో ఇటుక బట్టీలలో వెట్టి చాకిరి శ్రమ దోపిడి దళిత లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్-22పెద్దపెల్లి జిల్లాలోని కొన్ని ఇటుక బట్టీల లో చిన్న పిల్లల చేత. వెట్టి చాకిరి శ్రమ దోపిడి చేస్తున్న ఇటుక బట్టి యజమానులు లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు ఇక్కడ జరుగుతున్న అన్యాయాల గురించి వారి దృష్టికి తీసుకెళ్లిన వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండ అధికారులు మాకు తెలియదంటూ మాటలు దాటవేస్తున్నారు రాత్రి పగలు పనిచేస్తూ వెట్టి చాకిరి చేపిస్తున్నారు నిబంధన లు పాటించాలని మీటింగ్ పెట్టి ఇటుక బట్టి ఓనర్స్ అందరిని నిబంధనలు పాటించాలని సూచించడం జరిగింది అది చూసిన తర్వాత ఇప్పటికైనా వలస కార్మికులకు న్యాయం జరుగుతుందని ఎంతో సంతోషిస్తున్నారు కానీ రాంపల్లి శివారులో ఉన్న ఇటుక బట్టి ఓనర్ నాయుడు ఇటుక పేరు పివిసి చిన్నపిల్లలతో వెట్టిచాకిరి చేస్తున్నారని మేము వారిని అడగగా నీవు ఎవరివి నన్ను అడగడానికి నీవు నా బట్టి దగ్గరకు ఇంకోసారి రావద్దని నన్ను బూతులు తిట్టడం జరిగింది వెంటనే బట్టి యజమానిపై అధికారులు చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లల చేత పెట్టి చాకిరి చేయిస్తున్న ఇటుక బట్టి సీజ్ చేయాలని అలాగే చిన్న పిల్లలకు విముక్తి కలిగించాలని బొంకూరి కైలాసం పేర్కొన్నారు.

## ఓదెల కె జి బి వి కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో విజయకేతనం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్-22: మంగళవారం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో ఓదెల కె జి బి వి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని స్టేషన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన సబ్బు సతీష్ రాజకుమారిల పెద్దమ్మాయి అశ్విత 398మార్కులతో కె జి బి వి కళాశాలలో ఉత్తమ ఫలితం సాధించింది ఓదెలలోని కస్తూరిబా గాంధీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదివి మంచిమార్కులుతెచ్చుకున్నందుకు ఈఅమ్మాయిని పాఠశాల సిబ్బంది టీచర్స్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని అశ్విత మాట్లాడుతూ పాఠశాల సిబ్బంది టీచర్స్ నాతోటి విద్యార్థినీలు మా అమ్మా నాన్నల సహకారంతోనే ఇన్ని మార్పులు సంపాదించానని భవిష్యత్తులో కూడా మా అమ్మానాన్న సహకారంతో ఉన్నత విద్యలో కూడా మంచి మార్కులు సాధిస్తానని చెప్పింది. అశ్విత తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అమ్మాయికి మంచి మార్కులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బీర్కూర్ ఎంజేపీ,కేజీబీవి,జిజెసి విద్యార్థులు.






బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ః:కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో ఇంటర్ రెండవ సంవత్సరం లో ఎంపీసీ లో 964/1000 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థి ప్రేమ్ సింగ్.బైపిసి లో కేజీబీవి విద్యార్థి అంకిత 965/1000 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలచింది. ఇదిలా ఉండగా ఇంటర్ మొదటి సంవత్సరం లో టాపర్ గా నిలిచిన మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థులుమొదటి సంవత్సరం ఎంపీసీ బి.పర్విందర్ 446/470 ఎంజెపి, హరిధాస్ 446/470 ఎంజెపి, స్రవంతి 437/470 జిజెసి, మెహెన్ సుల్తానా 432/470 జిజెసి, శివతేజ 432/470 జిజెసి, 420/470 శ్రీనిజ జిజెసి.బైపిసి మొదటి సంవత్సరం శివరంజని 421/440 కేజీబీవీ, జ్యోతి 412/440 కేజీబీవీ, శ్రీ చరణ్ గౌడ్ 388/440 ఎంజెపి, మోసీన 381/440 జిజెసి, స్నేహాలత 356/440 జిజెసి, సునీల్ 322/440 జిజెసి, సీఈసి మొదటి సంవత్సరం. నవీన్ 435/500 ఎంజెపి, సౌమ్య 384/500 జిజెసి,రెండవ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు ప్రేమ్ సింగ్ 964/1000 ఎంజెపి, మానస 929/1000 జిజెసి, హాసిని 914/1000 జిజెసి, సత్యగంగా 905/1000 జిజెసి, ఈశ్వరి 901/1000 కేజీబీవీ.రెండవ సంవత్సరం బైపిసి.అంకిత 965/1000 కేజీబీవీ, అర్చన 958/1000 కేజీబీవీ, సాయివర్ధన్ 952/1000 ఎంజెపి.

## మట్టిలో మాణిక్యం జీవన్ చంద్ర



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లాలోనికి ఓ మారుమూల గ్రామంలో మట్టిలో మాణిక్యంలా మెరిశాడు కాదేపురం జీవన్ చంద్ర. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గంలో గల బీర్కూర్ మండలానికి చివరి గ్రామం బరంగ్ ఏడ్గి. ఈ గ్రామం కామారెడ్డి -నిజామాబాద్ రెండు జిల్లాలకు సరిహద్దు గ్రామం. ఆ గ్రామంలోని వ్యవసాయ కూలీలైన కాదేపురం చిన్న గంగాధర్ - అనిత దంపతుల ఏకైక కుమారుడు జీవన్ చంద్ర. ఈయన బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకొని, ప్రభుత్వం నిరుపేద దళిత విద్యార్థులకు చేయూతను అందించే బెస్ట్ అవలేబుల్ పథకంలో నస్రుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తాలో గల శ్రీ వెంకట సాయి విద్యానికేతన్ లో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుకున్నాడు. అనంతరం బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ 10వ తరగతులను అభ్యసించాడు. తదనంతరం బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ శివారులో గల తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో 916 మార్కులను సాధించి, ఇటు తల్లిదండ్రులకు అదేవిధంగా బరంగ్ ఏడ్గి గ్రామానికి అటు చదువుకున్న కళాశాలకు వన్నె తెచ్చాడు. ఇలాంటి ఆణిముత్యం మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు ఏర్పాట్లు




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) రాజీవ్ యువ వికాసం పథకం సబ్సిడీ రుణాలు పొందడానికి ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేయడానికై బుధవారం నుండి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , కమీషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 23 బుధవారం ఉ.10.00 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్ టి పి సి శాఖ, రామగుండం శాఖ , ఏప్రిల్ 24 గురువారం ఉ.10.00 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ఫెర్టిలైజర్ సిటీ ( మునిసిపల్ కాంప్లెక్స్) శాఖ, జల్లారం శాఖ, జ్యోతి నగర్ శాఖ. ఏప్రిల్ 25 శుక్రవారం ఉ.10.00 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా గోదావరి ఖని (శివాజీ నగర్), శాఖ, విట్టల్ నగర్ శాఖ, లక్ష్మీ నగర్ శాఖ ఎస్ సి సి ఎల్ శాఖకు సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు అధికారులు , ఎస్.సి. ఎస్ టి ,బి.సి, మైనారిటీ తదితర కార్పొరేషన్ అధికారులు ఈ ఇంటర్వ్యూ లు నిర్వహిస్తారని తెలిపారు. కాగా రోజుకు సుమారు రెండు వేల మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూ లకు హాజరు కానున్న నేపథ్యంలో అబ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్వ్యూ కు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నారు. నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు , మెప్మా విభాగం సిబ్బంది ఈ కౌంటర్ ల నిర్వహణ చూడనున్నారు.కాగా ఈ పథకానికి నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 11, 500మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా ఈ నెల 30 వరకు ఆయా బ్యాంకు శాఖల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు కొనసాగనున్నాయి. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్, పాన్, రేషన్ కార్డు/,ఆదాయ ధృవీకరణ ,కుల ధృవీకరణ వెంట తెచ్చుకోవాలని కమీషనర్ తెలిపారు.

## కృష్ణవేణి కళాశాలలో మార్కుల సునామీ!! ఇంటర్ ఫలితాల్లో అన్ని గ్రూపులలో టాప్ మార్క్స్

### కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) మంగళవారం రోజున విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ ఫలితాల్లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల మార్కుల సునామీ సృష్టించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ 990 ఎస్.రిత్విక, 988 ఓ.యశ్వంత్, బైపిసి ఎం.దీక్షిత్ గౌడ్ 957, జవేరియా ముస్కాన్ 933, సీఈసీ ఆర్.అక్షయ 936, ప్రథమ సంవత్సరం ఎంపీసీ టి.శశాంక్ 465, సిహెచ్.సాత్విక 461, హుజాయిఫా 461, బి.శ్రీ నిహారిక 460, బైపీసీ ఎం.సాత్విక 425, సీఈసీ ముస్కాన్ అంజుమ్ 485, పి సింధుజ 483, ఆర్.భవ్య 482 మార్కులు సాధించి రికార్డు సృష్టించినట్లు ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ అండ్ చైర్మన్ డాక్టర్ నాగండ్ల జమున రవికుమార్. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని, పట్టుదల, సాధన, లక్ష్యం విజయానికి సూత్రాలు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి విశిష్ట కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు తర్వాత చదువును ఇలాగే విజయవంతంగా పూర్తి చేసి సమాజంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలి అని ఆకాంక్షించారు




## వాయిల సింగారం విద్యార్థినికి రాష్ట్రస్థాయి ర్యాంక్



అనంతగిరి ఏప్రిల్ 22 శుభోదయం న్యూస్: మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామానికి చెందిన శీలం పరశురాం కుమార్తె శీలం శ్రావ్య వెయ్యి మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించింది పేద కుటుంబం నుండి వచ్చిన శ్రావ్య రాష్ట్రస్థాయిలో ర్యాంకు రావడం పట్ల గ్రామంలోని పలువురు హర్ష వ్యక్తం చేసి అభినందించారు..

## స్టేట్ ర్యాంకు తో సంచలనం సృష్టించిన రేస్ కళాశాల



కోదాడ: ఏప్రిల్ 22 శుభోదయం న్యూస్: మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటారు. కళాశాలకు చెందిన వంగవేటి అక్షయ హెచ్. నంబర్ (2552107410) ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది. చిత్తార చరణ్ శ్రీ తేజ ,జీడిమెట్ల లేఖనా రెడ్డి, ముక్క చరణ్ సాయి గౌడ్ లు 467 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. రెడ్డిమల్ల భార్గవి 466, మారెడ్డి మణిదీప రెడ్డి 465, మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగం నందు ఉప్పెల్లి అలేఖ్య 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు. షేక్ సుహానా 432 మార్కులు రాష్ట్రస్థాయిలో సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఈగోటి సన్నీ 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించింది. జనగం తేజస్వి 991 కట్టమూరి కీర్తన 990 మార్కులు సాధించగా సీనియర్ బైపిసి విభాగంలో పారెల్లి వర్షిత 975 దేవారం కీర్తన రెడ్డి 974 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కృషి చేసిన ఉపాధ్యాయులను అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి మెయిన్స్ ఫలితాలలో ఇంటర్ ఫలితాలలో అత్యంత ర్యాంకులు మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. రానున్న జేఈఈ అడ్వాన్స్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంసెట్ ఎఫ్ సెట్ ఫలితాలలో విద్యార్థులు ముందంజలో ఉంటారని ఆమె తెలిపారు. అనంతరం కళాశాల యజమాన్యం కోదాడ పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళి : జిల్లా ఎస్పి నరసింహ



సూర్యాపేట, ఏప్రిల్ 22 శుభోదయం న్యూస్: కానిస్టేబుల్ రాంబాబు మృతి బాధాకరమని ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు.మునగాల పోలీస్ స్టేషన్ పరిధి ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65 పై రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి ప్రభుత్వ హాస్పిటల్ నందు పూలమాలవేసి పోలీస్ శాఖ తరపున ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పోలీసు శాఖ ద్వారా రావలసిన అన్ని రకాల ఆర్థిక తోడ్పాట్లను ప్రభుత్వ సహాయంతో అందించే కారుణ్య నియామక ఉద్యోగం త్వరగా వచ్చేలా కృషి చేస్తాం అన్నారు.పోలీసు సిబ్బంది విధులు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలి. విధులలో అలసిపోతే కాస్త విశ్రాంతి తీసుకోవాలని విశ్రాంతి అనంతరం ప్రయాణాలు చేయడం మంచిదని అన్నారు. రాత్రి వేళ సొంత వాహనాలపై ప్రయాణం చేయకపోవడం మంచిది అన్నారు. పోలీసు సిబ్బంది అందరూ సాలరీ బ్యాంక్ అకౌంట్ కు పోలీస్ సాలరీ ప్యాకేజీ తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుని బంధువులు ఉన్నారు.

## సివిల్ డ్రెస్ లో పోలీసులమంటూ తనిఖీ చేసేవారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్




సూర్యాపేట, ఏప్రిల్ 22 శుభోదయం న్యూస్: సాధారణ దుస్తులు ధరించి పోలీసుల పేరు చెప్పి ఎవరైనా వాహనాలు తనిఖీలు చేసిన డబ్బులు వసూలు చేసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. పోలీసు సిబ్బంది ఎవరు కూడా సివిల్ డ్రెస్ లో వాహనాలు తనిఖీ చేయరు అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు కాకి యూనిఫామ్ ధరించి వాహనాలు తనిఖీలు చేస్తారని తెలిపారు. సాధారణ డ్రెస్సులో పోలీసులు అంటూ వాహన తనిఖీలు నిర్వహించిన డబ్బులు విలువైన వస్తువులు అడిగితే వారు పోలీసులు కాదనే విషయాన్ని గ్రహించి వెంటనే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉన్న వారూ వాహనాలను ఆపిన తనిఖీ నిర్వహించిన అప్రమత్తంగా ఉండాలని వెంటనే వారు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారని వారికి సహకరించాలని సూచించారు.

## పార్లమెంటే అత్యున్నతమైది : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్



న్యూఢిల్లీ : పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు.

## "లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారు"



అమరావతి : " లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారు.. మిగతా దుస్తులు విప్పేందుకు పూర్తిగా సహకరిస్తా " అని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎక్స్ వేదికగా విజయసాయి రెడ్డి స్పందిస్తూ. వైసిపి ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో తన పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిదని అన్నారు. తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు తన పేరుని లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అవినీతిలో ఏ రూపాయీ తాను ముట్టలేదని తెలిపారు. లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారని కానీ వారి మిగతా దుస్తులు విప్పేందుకు పూర్తిగా తాను సహకరిస్తానని చెప్పారు. వైసిపి హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో పాత్రధారి, సూత్రధారి కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డేనని ఇటీవల విజయసాయిరెడ్డి చెప్పిన విషయం విదితమే. మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కెసిరెడ్డేనని దీనికి సంబంధించి చెప్పాల్సి వస్తే మరిన్ని వివరాలు భవిష్యత్తులో వెల్లడిస్తానని అన్నారు. ఈ కేసులో నిన్న (సోమవారం) కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విజయ సాయిరెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## 'భారత్ సమ్మిట్ చరిత్రలో నిలిచిపోతుంది'



హైదరాబాద్: త్వరలో హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ కు సంబంధించి 'సాక్షి'తో మాట్లాడిన ఆయన.. 'జాతీయ , అంతర్జాతీయ రాజకీయ, సామాజిక ,ఆర్ధిక సమస్యల పై సమ్మిట్ లో చర్చ జరుగుతుంది. వందకు పైగా దేశాల నుంచి 400మందికి పైగా రాజకీయ, ఆర్థిక ,సామాజిక స్థితిగతుల లో నిష్ణాతులైన వారు సమ్మిట్ కు హాజరవుతారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పార్టీ లను ఆహ్వానించాం. రోహిత్ వేముల చట్టం తీసుకువస్తాం. ఈ చట్టం కోసం బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా ఒత్తిడి పెరుగుతుంది. హైదరాబాద్ ఇమేజ్ పెరగనుంది. ఖర్గే, సోనియా, రాహుల్ ,ప్రియాంక గాంధీ లతో పాటు కార్పోరేట్ పెద్దలకు ఆహ్వానం. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తాం' అని భట్టి విక్రమార్క తెలిపారు.భారత్ ఫౌండేషన్ సహకారంలో ఈ నెల 25, 26వ తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ ఐసీసీ)లో భారత్ సమ్మిట్ 2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

## పోప్ ఫ్రాన్సిస్ చివరి కోరిక



చారిత్రకంగా చూస్తే... పోప్స్ మృతదేహాలను వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బాసిలికా నేలమాళిగల్లో ఖననం చేయడం రివాజు. ఈ సంప్రదాయాన్ని కాదని 1903లో పోప్ లియో–13 మృతదేహాన్ని ఆయన కోరిక మేరకు సెయింట్ జాన్ లేటరన్ బాసిలికాలో పూడ్చిపెట్టారు. ప్రస్తుత పోప్ ఫ్రాన్సిస్ ఆఖరి కోరిక ఏంటో తెలుసా? తన భౌతిక కాయాన్ని వాటికన్ వెలుపల సెయింట్ మేరీ మేజర్ బాసిలికా చర్చి(రోమ్)లో ఖననం చేయాలనేది ఆయన మనోవాంఛ. 2023 డిసెంబరు 12న మెక్సికన్ వార్తా సంస్థ 'ఎన్‌'కు కు ఇంటర్వ్యూ ఇస్తూ ఫ్రాన్సిస్ తన అంత్యక్రియలకు సంబంధించి మనసులోని మాట బయటపెట్టారు. అంత్యక్రియల ఏర్పాట్ల గురించి ఆర్చ్ బిషప్ డీగో జియోవని రవేలీతో అంతకుముందే చర్చించినట్టు తెలిపారు. సెయింట్ మేరీ మేజర్ బాసిలికా చర్చి విషయానికొస్తే... ఆరుగురు పోప్స్ మృతదేహాలను అక్కడ ఖననం చేశారు. చివరిసారిగా 1669లో పోప్ క్లెమెంట్–9 అంత్యక్రియలు అక్కడ నిర్వహించారు. శిశువైన జీసస్ ను కన్య మేరీ ఎత్తుకున్న 'సేలస్ పోపులి రోమని' (రోమ్ ప్రజలకు రక్షణ) పెయింటింగ్ ఆ చర్చిలో ఉంది. ఆ చిత్రంతో పోప్ ఫ్రాన్సిస్ ది ప్రత్యేక అనుబంధం. పోప్ హోదాలో పర్యటనలు చేసి తిరిగొచ్చాక ఆయన దాని ఎదుట ప్రార్థనలు చేసేవారు.

# ఈసారి 'మహా' వంతు!




ఏదేమైనా హిందీని అందరికీ నేర్పించి తీరాలన్న సంకల్పం ఎలాంటి మలుపులు తిరుగుతుందో మహారాష్ట్రలో తాజాగా రాజుకుంటున్న వివాదాన్ని చూసైనా బీజేపీ తెలుసుకోవాలి. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కావొచ్చు... దూకుడు ప్రదర్శిస్తున్న బీజేపీని ఇరకాటంలో పెట్టాలని కావొచ్చు హిందీని బలవంతంగా రుద్దే విధానాన్ని అంగీకరించబోమని ప్రకటించి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దక్షిణాదిన దుమారం రేపారు. స్థానిక భాషతోపాటు ఇంగ్లిష్, మరేదైనా భాష ప్రాథమిక స్థాయిలో తప్పనిసరి చేసే నూతన విద్యావిధానాన్ని కేంద్రం తీసుకొచ్చిన నేపథ్యంలో స్టాలిన్ దాన్ని తప్పుబట్టారు. అదింకా పూర్తిగా చల్లారక మునుపే మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకూ మూడో భాషగా హిందీని తప్పనిసరి చేయటమే ఆ నిర్ణయం సారాంశం. ఇంతవరకూ ప్రాథమిక స్థాయిలో తప్పనిసరి భాషలు మరాఠీ, ఇంగ్లిష్ మాత్రమే. కానీ జాతీయ విద్యావిధానం చెబుతున్నట్టు 'ఏదైనా మరో భాష' కూడా తప్పనిసరి గనుక హిందీని ఆ రెండింటితో జత చేశామని ప్రభుత్వం అంటున్నది. సహజంగానే మహారాష్ట్రలో ఇది వివాదాన్ని రేకెత్తించింది. 'మేం హిందువు లమేగానీ... హిందీ అవసరం లేద'ంటూ మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) ముంబై నగరంలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెట్టింది. నిజానికి ఎంఎన్‌ఎస్ అయినా, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) అయినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయంగా అయోమ యంలో పడ్డాయి. ఎంఎన్‌ఎస్ ఏర్పడి ఇరవయ్యేళ్లు కావొస్తున్నా ఇంతవరకూ ఆ పార్టీ అసెంబ్లీలోకి అడుగుపెట్టలేకపోయింది. యూబీటీగా చీలకముందు శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్, ఎన్సీపీలతో కూటమి ప్రభుత్వాన్ని నడిపారు. కానీ ఏక్‌నాథ్ షిండే రూపంలో వచ్చిపడిన విపత్తుతో పార్టీ నిలువునా చీలిపోవటమే కాక, అధికారాన్ని కూడా కోల్పోయింది. జనం సానుభూతి చూపిస్తా రనుకుంటే అదీ జరగలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడి నిండా ఆర్నెల్లు కాలేదు. కనుక విపక్షాలు ఏం చేయటానికీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో మహారాష్ట్ర సర్కారు విపక్షాలకు ఆయుధాన్ని అందించింది. తమిళనాడులో స్టాలిన్ హిందీ వివాదాన్ని రేకెత్తించినప్పుడు కేంద్రం తన విధానాన్ని గట్టిగా సమర్థించుకుంటూ ఒక మాట చెప్పింది. మూడో భాషగా హిందీయే నేర్పాలని తాము పట్టుబట్టడం లేదని, దేశ భాషల్లో దేన్నయినా ఎంపిక చేసుకోవచ్చని అన్నది. కానీ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఇస్తున్న వివరణ చూస్తే అందుకు భిన్నంగావుంది. నూతన విద్యావిధానంలో భాగంగా స్థానిక భాష, ఇంగ్లిష్‌తోపాటు హిందీని కేంద్రం తప్పనిసరి చేసిందని, దాన్నే తాము అమలు చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ వివరణ సహజంగానే తమిళనాడులో పాలక డీఎంకేకు అందివచ్చింది. మూడో భాషగా 'మరేదైనా' నేర్చుకోవచ్చన్న నిబంధన ఆంతర్యమేమిటో మహా రాష్ట్ర నిర్ణయం బట్టబయలు చేసిందని ఆ పార్టీ అంటున్నది. దేశంలో హిందీని ఏదో విధంగా దొడ్డిదోవన అనుసంధాన భాషగా చేయాలన్నదే కేంద్రంలోని ఎన్డీయే పాలకుల ఉద్దేశమని విమర్శి స్తోంది. యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా కేంద్రంనుంచి ఇలాంటి ప్రయత్నాలే జరిగాయి. వాటిని ఎప్పటికప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, మరీ ముఖ్యంగా తమిళనాడు వ్యతిరేకిస్తూనే వచ్చాయి. తమిళనాడు మాదిరే మహారాష్ట్రలో కూడా భాషాభిమానం బాగా ఎక్కువ. దాన్ని అన్నివిధాలా ఉపయోగించుకుందామని ఠాక్రే సోదరులు భావిస్తున్నట్టు కనబడుతోంది. సొంత అన్నదమ్ములు కాకపోయినా ఇద్దరూ శివసేనలో కలిసి పనిచేసేవారు. 2005లో వారిమధ్య పొరపొచ్చాలు బయల్దే రాక పార్టీ అధినేత బాల్ ఠాక్రే ఇద్దరి మధ్యా రాజీకి ప్రయత్నించారు. కానీ అది ఫలించలేదు. 2006లో రాజ్ ఠాక్రే ఎంఎన్‌ఎస్ స్థాపించారు. మొదట్లో యూపీ, బిహార్‌లనుంచి వలస వచ్చేవారి వల్ల స్థానికుల ఉపాధి దెబ్బతింటున్నదని, వారు దాదాగిరీ చలాయిస్తున్నారని ఆరోపిస్తూ నడిపిన ఉద్యమం హింసాత్మకంగా మారింది. ఆ తర్వాత దుకాణాల బోర్డులన్నీ మరాఠీలో ఉండాలంటూ సాగించిన ఉద్యమం కూడా ఆ తోవలోనే నడిచింది. ఇవిగాక మరాఠీ ఆత్మగౌరవం పేరిట చాలా ఉద్యమాలు నడిపినా రాజ్ ఠాక్రేకు కలిసిరాలేదు. ఇప్పుడు బలవంతంగా హిందీ రుద్దుతున్నారన్న అంశంపై సాగించే ఉద్యమానికి స్పందన ఏమాత్రం వస్తుందన్నది చూడాలి. మహారాష్ట్రకు రావా ల్సిన ప్రాజెక్టులను గుజరాత్‌కు తన్నుకుపోవటాన్ని తప్పుబడుతూ నిరుడు లోక్‌సభ ఎన్నికల సమ యంలో తాను నిలదీసినప్పుడు రాజ్ కలిసిరాలేదని, అదే జరిగుంటే ఇవాళ కేంద్రంలో ఎన్డీయే సర్కారు ఉండేది కాదని ఉద్ధవ్ వాదన. తమ మధ్య కేవలం చిన్న చిన్న అపోహలు మాత్రమే ఉండే వని ఉద్ధవ్ అంటుంటే... అసలు సోదరులిద్దరూ విడిపోయిందెక్కడని యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి ఠాక్రే సోదరుల ప్రకటనలు వారిద్దరూ మళ్లీ కలిసి పనిచేయబోతు న్నారన్న సంకేతాలిస్తున్నాయి. అది బీజేపీ మనుగడను దెబ్బతీస్తుందా లేదా అన్నది చూడాలి. అయితే పాలకులు మేల్కొనాల్సిన సమయం వచ్చింది. 1963 నాటి అధికార భాషల చట్టం, దానికి 1967లో తీసుకొచ్చిన సవరణలు గమనించి మసులుకుంటే భాషా వివాదం తలెత్తదు. అధి కార లావాదేవీలన్నిటా ఇంగ్లిష్, హిందీ వినియోగించాలని, హిందీ మాతృభాషగా లేని రాష్ట్రాలతో ఇంగ్లిష్‌లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించాలని చట్టం స్పష్టంగా చెబుతున్నప్పుడు అందరూ హిందీ నేర్చుకు తీరాలని శాసించటం సరికాదు. దేశ సమైక్యత, సమగ్రత పేరిట దాన్ని తలకెత్తుకుంటే అందుకు విరుద్ధమైన ఫలితాలొస్తాయి. మహారాష్ట్ర పరిణామాలు ఆ సంగతిని చాటుతున్నాయి.

# ఇక జైనుల వంతా?!



చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బుల్డోజింగ్‌ని ఒక సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తోంది బీజేపీ. ముఖ్యంగా మైనారిటీలను లక్ష్యంగా కూల్చివేతల దుర్మార్గం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. "ఈ దేశంలో చట్టాలు, నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని కాలదన్ని కూల్చివేతలకు పాల్పడడం అమానవీయం. కూల్చివేతలు ఒక ఫ్యాషన్‌గా మారకూడదు" అని సుప్రీంకోర్టు డబుల్ ఇంజన్ సర్కార్‌ను చీవాట్లు పెట్టి రెండు వారాలు కూడా కాకముందే ముంబయిలో జైనులు ఎక్కువగా వుండే విలేపార్లే ప్రాంతంలో పార్శ్వనాథ మందిరంపైకి బుల్డోజర్లును పంపింది. ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే ప్రతీకార ధోరణికి స్వస్తి పలకాలన్న సర్వోన్నత న్యాయ స్థానం అక్రమ నిర్మాణాల పట్ల వ్యవహరిం చాల్సిన విధివిధానాలను కూడా ప్రకటించి, అవి దేశం మొత్తానికి వర్తిస్తాయని స్పష్టంగా చెప్పింది. కాషాయ పాలకులు వాటిని బేఖాతరు చేసి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా రనడానికి జైన మందిర కూల్చివేత తాజా ఉదాహరణ. కాంబ్లీవాడీలో నేమీనాథ్ సహకార గృహ నిర్మాణ సంఘ ఆవరణలో ఉన్న జైన మందిరాన్ని కూల్చేయడంపై విపరీతమైన వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఈ మందిరానికి మరమ్మతులు సైతం బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) అనుమతితోనే చేశారు. ఫడ్నవిస్ సర్కారు అప్పుడేం చేసింది? ఇలాంటి నిర్మాణాలను క్రమబద్ధీకరించాలన్న ప్రభుత్వ తీర్మానం మేరకు మందిర ధర్మకర్త బీఎంసీకి దరఖాస్తు కూడా చేసుకున్నారు. అప్పుడైనా మహారాష్ట్ర ప్రభుత్వానికి గానీ, బీఎంసీ అధికారులకు గానీ ఈ మందిరాన్ని అక్రమంగా నిర్మించారన్న స్పృహ ఎందుకు కలగలేదు? జైన మతానుయాయులు శనివారం కె–తూర్పు వార్డ్ ఆఫీసు దగ్గర భారీ సంఖ్యలో నిరసనకు దిగారు. మందిరాన్ని కూల్చి వేయడం వల్ల కొన్ని మతపరమైన గ్రంథాలు కూడా ధ్వంసం అయిపోయాయి. అక్రమంగా నిర్మించింది మందిరం అయితే ఆ విషయమై చర్య తీసుకోవడానికి బీఎంసీ అధికారులకు అధికారం ఉండొచ్చు. కానీ ఆ క్రమంలో మత గ్రంథాలను కూడా ధ్వంసం చేసే అధికారం ఎక్కడిదని వారు ప్రశ్నిస్తున్నారు. స్థానిక హోటల్ యజమానికి మేలు చేసేందుకే ఈ మందిరాన్ని కూల్చేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. అదే నిజమైతే బీజేపీ ప్రభుత్వం ఇతర మతాల మీద దాడి చేయడమే కాదు, తమకు అనుకూలురైన వ్యాపారస్థులకు కొమ్ము కాస్తోందని భావించవలసి వస్తుంది. ఈ విధ్వంసకాండపై స్పందించాల్సిన అధికారులు ముఖం చాటేయడంతో అనుమానాలకు మరింత ఊతం ఇస్తున్నాయి. జైన, బౌద్ధ మతాలు మన దేశంలో పుట్టినవేగా! వాటిని కూడా కూలుస్తారా? ఇస్లాం, క్రైస్తవం లాంటి మతాలను తప్పిస్తే మిగతా మతాలన్నింటినీ హిందూ మతంలో భాగమేనని వాదించే బీజేపీ ఇప్పుడు జైనుల మీద కత్తిగట్టడానికి కారణం ఏమిటి? వంటి అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నిరసనలో స్వయంగా ఓ మహారాష్ట్ర మంత్రి, ఓ శాసన సభ్యుడు కూడా చేరిపోయారు. జైన మందిరాన్ని కూల్చేయడానికి ముందు బీఎంసీ అధికారులు ఆ సంస్థ నిర్వాహకులకు నోటీసు జారీ చేసింది నిజమే. కానీ మందిర నిర్వాహకులు ముంబయి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం కోర్టు స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగిపోయాయి. అయినా బీఎంసీ పార్శ్వనాథ మందిరాన్ని కూల్చేయడం దుస్సాహసమే. న్యాయస్థానాలంటే లెక్క లేకపోవడమే. ఇందుకు డబుల్ ఇంజన్ సర్కార్ ప్రోద్బలమే కారణం కావొచ్చు. శనివారం వారి నిరసన ప్రదర్శన భారీదే అయినా శాంతియుత పద్ధతిలోనే జరిగింది. బీజేపీ ధోరణి చూస్తూ ఉంటే ఎవరినీ వదిలిపెట్టేట్టుగా కనిపించడం లేదు. నిన్నటికి నిన్న ఈస్టర్ పండుగ సందర్భంగా అహ్మదాబాద్ ఒదావ్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవుల మీద మతోన్మాదులు కత్తులు, కర్రలతో దాడుల చేయడం చూస్తుంటే ఇది లౌకికదేశమా కాదా అన్న సందేహం కలుగుతుంది. ముస్లింలు మాత్రమే కాదు ఏ అల్పసంఖ్యాక వర్గాలనైనా సహించే స్థితిలో సంఘ్ పరివార్ సర్కారు లేదని స్పష్టం అయిపోయింది. కుల భేదాలకు స్వస్తి పలికి, సామాజిక ఐక్యత సాధించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) అధినేత మోహన్ భగవత్ వారి పరివారానికి పిలుపునిచ్చారు. అంటే దానికి వ్యతిరేకంగా చేయడమేనా? ప్రార్థనా స్థలాలు, కట్టడాల స్వభావాన్ని మార్చకూడదని నిర్దేశించే 1991 నాటి చట్టాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవు. కేవలం భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటమే లక్ష్యంగా బరి తెగిస్తున్న బుల్డోజింగ్ పాలకులకు ఏ తీర్పులు కనువిప్పు కల్గిస్తాయి. ఒక్క ప్రజల తీర్పు తప్ప.

# పసి హృదయాల్లో విషబీజాలు




చరిత్ర లేనివాళ్లు చరిత్రను వక్రీకరిస్తారు. తాము లేని చరిత్రలోకి తామే అధినాయకులైనట్టు అడ్డదారిన జొరబడతారు. ఇందుకు అడ్డొచ్చే అసలు చరిత్రను తొలగించే దుష్కృత్యానికి తెగిస్తారు. పాఠ్య పుస్తకాల కాషాయీకరణ, చరిత్ర వక్రీకరణ రెండు దశల్లో జరుగుతోంది. నిజ చరిత్రకు మసిపూయడం, తగ్గించటం, తొలగించటం మొదటి దశ అయితే– తాము లబ్ధి పొందే అంశాలను పుస్తకాల పుటల్లోకి ఎక్కించటం రెండో దశ. భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో 2014 నుంచి ఈ రెండు ప్రయత్నాలూ పకడ్బందీగా జరుగుతున్నాయి. జాతీయ విద్య, పరిశోధనా మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యాన ప్రచురితమయ్యే పాఠ్య పుస్తకాల్లో ఈ తరహా మార్పులు ప్రతి ఏటా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వ పథకాలను పాఠ్యాంశాల్లో చేర్చటం ద్వారా లబ్ధి పొందాలని బీజేపీ తలపెట్టింది. ఏడో తరగతి పాఠ్యపుస్తకాల్లో అవగాహన, అభ్యాసం పేరుతో కేంద్ర పథకాలను ఏకరువు పెట్టి, వాటి గురించి ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠాలనే కాదు, ఇతరత్రా విషయాలనూ తెలుసుకోవాలంటూ ఈ మార్పుల గురించి ఎన్‌సీఈఆర్‌టీ అకడమిక్ కో ఆర్డినేటర్ కీర్తి కపూర్ పరిచయ వాక్యాలు రాశారు. మేకిన్ ఇండియా, డిజిటల్ భారత్, ఏక్ భారత్, గోశాల వంటి అంశాలపై మోడీ ప్రభుత్వ ఘనతలను ఏకరువు పెట్టారు. ఇతర విషయాలను తెలుసుకోవటమంటే– విద్యార్థులను ప్రభుత్వ పథకాల ప్రచారానికి వినియోగించుకోవటమా? శాస్త్రీయ పరిశోధనలో నిలవని అభిప్రాయాలను, నమ్మకాలను పసివాళ్ల మీద రుద్దటమా? పాఠ్యపుస్తకాల్లో తనకు అనుకూలమైన మార్పులను చొప్పించే పనిని మోడీ ప్రభుత్వం చాలాకాలంగా చేస్తోంది. ఎప్పటికప్పుడు విద్యావేత్తలు, మేధావుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా వాటిని లక్ష్యపెట్టకుండా ముందుకెళుతోంది. ఉన్నత విద్యాసంస్థల ముఖ్య స్థానాల్లో ఆరెస్సెస్ నేపథ్యమున్న వ్యక్తులను కూచోబెట్టి, పాఠ్య పుస్తకాలను కాషాయీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో మత సామరస్యాన్ని బోధించే పాఠాలను ఒక్కొక్కటిగా అటకెక్కించారు. భగత్‌సింగ్ భావాలను, మత వివక్ష గురించి ఫూలే, అంబేద్కర్ చెప్పిన సంగతులను పాఠాల్లోంచి తొలగించారు. స్వాతంత్ర్య పోరాటంలో వీసమెత్తు పాత్ర లేని సావర్కర్ వంటి లంగుబాటు నేతలను గొప్ప యోధులుగా చిత్రీకరించే బోధనలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. 3, 6 తరగతుల పాఠ్య పుస్తకాల నుంచి రాజ్యాంగ ప్రవేశికను తొలగించారు. పదో తరగతి సైన్సు పాఠ్యాంశాల్లోంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

జీవుల పుట్టుక – వికాసాల గురించి ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి గొప్ప మూలమలుపు అయిన డార్విన్ సిద్ధాంతాన్ని మతవాదులు తిరస్కరించటం మామూలే! ఆ సిద్ధాంతం తమ మత విశ్వాసాల పేకమేడలను కూల్చి పడేస్తుందని వాళ్ల భయం! "అసత్యమైన జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యాలయాల్లో బోధించకూడదు" అని సాక్షాత్తూ బీజేపీ మంత్రి సత్యపాల్ సింగ్ రాసిచ్చిన తర్వాతే ఆ పాఠం తొలగించటం గమనార్హం. పన్నెండో తరగతి పొలిటికల్ సైన్సులో బాబ్రీ మసీదు అంశానికి సంబంధించిన పాఠాన్ని వాస్తవాలకు విరుద్ధంగా మార్చేశారు. బాబ్రీ మసీదు అన్న మాటను పూర్తిగా ఎత్తేసి, మూడు గోపురాల నిర్మాణంగా పేర్కొన్నారు. అది రామ జన్మభూమి అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్టుగా అసత్యాన్ని జోడించారు. పదకొండో తరగతి సాంఘిక శాస్త్రం నుంచి రెండేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ విలీన సందర్భాన్ని తొలగించారు. మన దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్ గురించి పాఠాన్ని పక్కన పడేశారు. ఏ వివక్ష, పక్షపాతం లేని పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యార్థుల్లో తప్పుడు భావాలు నాటే దిశగా పాఠ్య పుస్తకాల కూర్పు జరుగుతూ ఉంది. విద్యార్థుల నెత్తిన తమ పథకాల ప్రచారం మోపే కుయుక్తి కూడా ఇందులో భాగమే! ఏటా ఐదు కోట్ల మంది చదివే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో అహేతుకం, అశాస్త్రీయం, అసత్యాలతో కూడిన పాఠాలను ప్రవేశపెడితే రేపటి పౌరులు ఎలా తయారవుతారు? ఇది ఆందోళన కలిగించే పరిణామం. దీన్ని వ్యతిరేకించటం ఆలోచనాపరులందరి కర్తవ్యం.